ప్రజల సంపూర్ణ ఆరోగ్యమే లక్ష్యం

ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్


భీమవరం అర్బన్: భీమవరంలో వృద్ధుడిని ఆరోగ్య వివరాలు అడిగి తెలుసుకుంటున్న ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్


కాళ్ల: కొలనపల్లిలో నిర్వహించిన వైద్య శిబిరంలో జగనన్న ఆరోగ్య సురక్ష కిట్లు అందజేస్తున్న పీవీఎల్ నర్సింహరాజు

భీమవరం అర్బన్: రాష్ట్ర ప్రజల సంపూర్ణ ఆరోగ్యమే లక్ష్యంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వైద్య రంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చారని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ అన్నారు. గురువారం భీమవరం మండలం దెయ్యాలతిప్ప గ్రామంలో ఏర్పాటు చేసిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి గర్భస్థ శిశువు నుంచి వృద్ధుల వరకు అధునాతన వైద్యాన్ని అందిస్తూ సంపూర్ణ ఆరోగ్యానికి చర్యలు తీసుకున్నారన్నారు. గ్రామాల్లో విలేజ్ హెల్త్ క్లినిక్ సెంటర్ల ద్వారా షుగర్, బీపీ, రక్త పరీక్షలు, ఉచిత మందులు ఇస్తున్నారన్నారు. ఫ్యామిలీ ఫిజీషియన్ కాన్సెప్ట్ ద్వారా డాక్టర్ల బృందం ఇంటింటికీ వెళ్లి దీర్ఘకాలిక రోగులకు వైద్యాన్ని అందిస్తున్నారన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు కాండ్రేగుల నరసింహరావు, ఏఎంసీ మాజీ చైర్మన్ తిరుమాని ఏడుకొండలు, ఏఎంసీ డైరెక్టర్ బొమ్మిడి బాబు రాజేంద్రప్రసాద్, ఎంపీటీసీ రామాని నరసింహస్వామి, రామాని రెడ్డియ్య, సంధి యోహాన్, నల్లగంగుల జ్ఞానరాజు, తిరుమాని చంద్రమోహన్, కొప్పర్తి సత్యనారాయణ, తిరుమాని ధనంజయ రాజు, కోమటి రాంబాబు, కొట్టి కుటుంబరావు, కోళ్ల బాలకృష్ణ, నాగిడి నారాయణ స్వామి పాల్గొన్నారు.

ప్రతి ఇంటికీ మెరుగైన వైద్యం

కాళ్ల: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో ప్రతి ఇంటికీ మెరుగైన వైద్యం అందుతోందని డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నర్సింహరాజు అన్నారు. గురువారం మండలంలోని కొలనపల్లిలో మండల పరిషత్ పాఠశాల నందు జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం నిర్వహించారు. గ్రామస్తులకు ఆరోగ్య పరీక్షలు చేసి మందులు అందజేశారు. శిబిరాన్ని పరిశీలించిన పీవీఎల్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరికీ ఉచితంగా వైద్యం అందించాలనే లక్ష్యంతో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రారంభించారని స్పష్టం చేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో స్వాతి, వైద్యుడు ఎస్.సునీల్, సర్పంచ్ కొనకంచి సూర్యనారాయణమూర్తి, కోమటిగుంట సర్పంచ్ బోనం శివకుమార్, ఎంపీటీసీ సభ్యుడు సత్యనారాయణ రాజు, కోపల్లె సొసైటీ అధ్యక్షుడు వేగేశ్న జయ రామకృష్ణంరాజు, వేగేశ్న నాగరాజు, వైఎస్సార్ సీపీ మండలాధ్యక్షుడు గణేశ్న రాంబాబు పార్టీ నాయకులు, కార్యకర్తలు, వైద్యారోగ్య సిబ్బంది పాల్గొన్నారు.


వీరవాసరం: తోకలపూడిలో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరంలో పరీక్షలు చేస్తున్న వైద్యుడు


ఉండి: కలిగొట్లలో ఆరోగ్య సురక్ష కిట్లు అందజేస్తున్న ఎంపీపీ, వైఎస్సార్ సీపీ నాయకులు

ఆరోగ్య సమాజ నిర్మాణమే వైఎస్సార్ సీపీ లక్ష్యం

వీరవాసరం: ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణమే వైఎస్సార్ సీపీ లక్ష్యమని ఏఎంసీ చైర్మన్ కోటిపల్లి బాలదుర్గ నాగ మల్లేశ్వరరావు తెలిపారు. మండలంలోని తోకలపూడి గ్రామ సచివాలయం వద్ద మంగళవారం నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. అభివృద్ధి, సంక్షేమంతో పాటు ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి బృహత్తర కార్యక్రమాన్ని చేపట్టారని వివరించారు. సచివాలయ పరిధిలోని ప్రజలకు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించి, మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ వీరవల్లి శ్రీనివాస్, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ కడలి ధర్మారావు, పార్టీ నాయకులు గొలగాని సత్యనారాయణ, వన్నెంరెడ్డి సుబ్రహ్మణ్యం, పెచ్చెట్టి వీరాంజనేయులు, పి.జ్యోతి, సుజాత రాణి, సత్యనారాయణ రాజు, క్రాంతి, కార్మూరి కుమార్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

ఆరోగ్య ఆంధ్రావని రూపకల్పనే ధ్యేయం

ఉండి: రాష్ట్రాన్ని ఆరోగ్య ఆంధ్రావనిగా తీర్చిదిద్దేందుకే సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారని ఎంపీపీ ఇందుకూరి శ్రీహరినారాయణరాజు, వైఎస్సార్ సీపీ మండలాధ్యక్షుడు పీవీఆర్‌కే ఆంజనేయరాజు తెలిపారు. గురువారం ఉండి మండలం కలిగొట్ల సచివాలయ పరిధిలో పార్టీ గ్రామ అధ్యక్షుడు చింతలపాటి రఘుపతిరాజు ఆధ్వర్యాన కలిగొట్ల, ఆరేడు గ్రామాలకు వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా రోగులకు ఆరోగ్య సురక్ష కిట్లు అందజేసి వైద్య పరీక్షలను వైఎస్సార్ సీపీ నాయకులు పరిశీలించారు. ఎంపీపీ, పార్టీ మండలాధ్యక్షుడు మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కార్పొరేట్ వైద్యాన్ని ఉచితంగా ఇంటి వద్దే ప్రజలకు అందిస్తున్నారన్నారు. కార్యక్రమంలో చింతలపాటి వెంకట్రామరాజు, ఆరేడు సర్పంచ్ కట్రెడ్డి బ్రహ్మానందం, చింతలపాటి ఆంజనేయరాజు, పార్టీ ఆరేడు గ్రామ అధ్యక్షుడు కృష్ణ, గెద్దం భాగ్యరాజు, బి.రామకృష్ణ, డాక్టర్ కీర్తన, సచివాలయ కన్వీనర్‌లు, వలంటీర్‌లు, ఆశా వర్కర్‌లు, ఆయా గ్రామాల పార్టీ నాయకులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉండాలి


భీమవరం 7వ వార్డులో వైద్య శిబిరాన్ని పరిశీలిస్తున్న డీఎంహెచ్‌ఓ, వైఎస్సార్ సీపీ నాయకులు

భీమవరం (ప్రకాశంచౌక్): ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉండాలనే రాష్ట్ర ప్రభుత్వం జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాలను నిర్వహిస్తోందని జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి ఉమా మహేశ్వరరావు తెలిపారు. పట్టణంలోని 7వ వార్డులో గురువారం జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడారు. ప్రతి ఒక్కరూ సంపూర్ణ ఆరోగ్యంతో ఉండాలంటే ఎప్పటికప్పుడు వైద్య పరీక్షలు చేయించుకోవాలని, ప్రభుత్వమే ఉచితంగా అన్ని వైద్య పరీక్షలు చేస్తోందని తెలిపారు. వైఎస్సార్ సీపీ పట్టణాధ్యక్షుడు తోట భోగయ్య మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రజారోగ్యానికి పెద్దపీట వేశారని, భీమవరం నియోజకవర్గంలో ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ ప్రజారోగ్యం పట్ల చిత్తశుద్ధితో పనిచేస్తున్నారని చెప్పారు. మున్సిపల్ కమిషనర్ ఎం.శ్యామల మాట్లాడుతూ 7వ వార్డులో నిర్వహించిన జగనన్న సురక్ష శిబిరంలో సుమారు 600 మంది వరకూ వైద్య సేవలు పొందినట్లు తెలిపారు. శిబిరానికి వచ్చిన వారికి ఉచిత పరీక్షలు, మందులు అందజేసినట్లు తెలిపారు. స్పెషలిస్ట్ డాక్టర్లు వైద్య సేవలు అందించారని చెప్పారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు వాసర్ల ముత్యాలరావు, కోడె యుగంధర్, కందికట్ల ఎడ్వర్డ్, గాదిరాజు రామరాజు, గూడూరి రాధాకృష్ణ, వాసర్ల ప్రవీణ్, కొత్తల నాగబాబు, వాసంశెట్టి శ్రీనివాస్, కట్టా రవి తదితరులు పాల్గొన్నారు.

క్లుప్తంగా

ఏఐసీయూఈఎఫ్ జోనల్ సెక్రటరీగా జహీర్ అహ్మద్


ఎం.జహీర్ అహ్మద్

సాక్షి, భీమవరం: భీమవరం డీఎన్నార్ కళాశాల సూపరింటెండెంట్ ఎం.జహీర్ అహ్మద్ ఆల్ ఇండియా కాలేజ్, యూనివర్సిటీ ఎంప్లాయిస్ ఫెడరేషన్(ఏఐసీయూఈఎఫ్) ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాఖ జోనల్ సెక్రటరీగా నియమితులయ్యారు. గతంలో ఈయన ఆంధ్రప్రదేశ్ ఎయిడెడ్ కాలేజెస్ నాన్ టీచింగ్ స్టాఫ్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షునిగా పనిచేశారు. రాష్ట్రశాఖ జోనల్ సెక్రటరీగా నియమితులైన జహీర్ అహ్మద్‌కు కళాశాల పాలకవర్గం, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది అభినందనలు తెలిపారు.

నేడు కలిసిపూడిలో జగనన్న ఆరోగ్య సురక్ష

ఉండి: మండలంలోని కలిసిపూడి గ్రామంలో శుక్రవారం ఉదయం 9:30 గంటల నుంచి జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు వైఎస్సార్ సీపీ మండలాధ్యక్షుడు పీవీఆర్‌కే ఆంజనేయరాజు తెలిపారు. పార్టీ శ్రేణులు పాల్గొనాలని ఆయన కోరారు.

భీమవరం పట్టణాభివృద్ధికి కృషి


సీసీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్

భీమవరం (ప్రకాశంచౌక్): భీమవరం పట్టణాన్ని కోట్లాది రూపాయలు వెచ్చించి అభివృద్ధి చేస్తున్నామని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ తెలిపారు. గురువారం పట్టణంలోని 9వ వార్డులో రూ.27 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్డు, డ్రెయిన్‌ను ఆయన ప్రారంభించారు. అలాగే రూ.10 లక్షలతో నిర్మించే సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్లు, డ్రెయిన్ సమస్యలు లేని పట్టణంగా భీమవరాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దడానికి కృషి చేస్తున్నామన్నారు. ఎక్కడైనా రోడ్డు, డ్రెయిన్ సమస్య ఉంటే తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎం.శ్యామల డీసీఎంఎస్ చైర్మన్ వేండ్ర వెంకటస్వామి, జెడ్పీటీసీ సభ్యుడు కాండ్రేగుల నరసింహారావు, ఏఎంసీ మాజీ చైర్మన్ తిరుమాని ఏడుకొండలు, వైఎస్సార్ సీపీ పట్టణాధ్యక్షుడు తోట భోగయ్య, నాయకులు చెల్లబోయిన సూర్యప్రకాష్, వేండ్ర విజయదుర్గ, చెల్లంకి గిరి, అల్లూరి నాగవల్లి, కందిగట్ల ఎడ్వర్డ్, భలే ఏసుబాబు తదితరులు పాల్గొన్నారు.

పారదర్శకంగా విద్యుత్ సమస్యల పరిష్కారం


మాట్లాడుతున్న ఏడీఏ ఎల్‌వీ శ్రీనివాసరావు

ఆకివీడు: విద్యుత్ బిల్లుల్లో సమస్యల పరిష్కారానికి వినియోగదారుల ముంగిటే పరిష్కార వేదికను ఏర్పాటు చేసినట్లు ఏడీఏ ఎల్‌వీ శ్రీనివాసరావు చెప్పారు. స్థానిక విద్యుత్ సబ్‌స్టేషన్ వద్ద గురువారం ఆయన విలేకరులతో మాట్లాడారు. విశ్రాంతి న్యాయమూర్తి, సీజీఆర్ఎఫ్ చైర్మన్ బి.సత్యనారాయణ సమక్షంలో వినియోగదారులు తమ సమస్యలను తెలియజేయవచ్చునని చెప్పారు. లోఓల్టేజ్ సమస్యతో పడుతున్న ఇబ్బందులపై కూడా సమావేశంలో ఫిర్యాదు చేయవచ్చునన్నారు. విద్యుత్ బిల్లుల లోపాలతో ఆర్థిక భారం ఏర్పడుతుందని తెలియజేసిన వినియోగదారుల బిల్లుల్ని క్షుణ్ణంగా పరిశీలించి, స్థానిక విద్యుత్ సిబ్బందితో చర్చించి లోపాల్ని సరిజేసి, వినియోగదారులకు, సంస్థ ప్రతినిధులకు తెలియజేస్తామన్నారు. విద్యుత్ వినియోగదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. విద్యుత్ వినియోగం తదితర అంశాలపై అవగాహన కల్పించేందుకు మండలంలోని దుంపగడప వీవీ గిరి ప్రభుత్వ కళాశాలలో సదస్సును శుక్రవారం ఉదయం 10 గంటలకు ఏర్పాటు చేసినట్లు రూరల్ ఏఈ ప్రసాదరాజు చెప్పారు.

హౌసింగ్ సొసైటీలో అవినీతిపై ఆరోపణలు

భీమవరం (ప్రకాశంచౌక్): ప్రభుత్వ ఉద్యోగుల గృహ నిర్మాణం కోసం ఏర్పాటు చేసిన సొసైటీలో సైట్ల కొనుగోలు విషయంలో అవినీతి జరిగిందని స్థల యజమాని భూపతిరాజు వెంకట నరసింహరాజు (పేకేరు శ్రీను) గురువారం స్థానికంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆరోపించారు. హౌసింగ్ సొసైటీ ముఖ్య నేత ఒకరు రూ.60 కోట్ల అవినీతికి పాల్పడ్డారని ఆయన తెలిపారు. 22 ఎకరాల భూమి కొనుగోలు చేసి డెవలప్‌మెంట్ కోసం ఇచ్చామని, దానికి సంబంధించి రూ.22.65 కోట్లు ఇవ్వాల్సి ఉండగా రూ.13.50 కోట్లు చెల్లించారని, మిగిలిన బకాయి ఇవ్వాల్సి ఉందని తెలిపారు. సొసైటీ సభ్యుల సొమ్ము కూడా ఏంచేశారనేది చెప్పడం లేదని, దీనిపై సభ్యులు ప్రశ్నించాలని ఆయన కోరారు.

పథకాలతో ప్రజలకు ఆర్థిక భరోసా


ఏలూరుపాడులో సంక్షేమ పథకాలను వివరిస్తున్న డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నర్సింహరాజు

- వచ్చే ఎన్నికల్లో ఏలూరుపాడులో వైఎస్సార్ సీపీ మెజార్టీ ఖాయం
- గడప గడపకు మన ప్రభుత్వంలో పీవీఎల్ నర్సింహరాజు

కాళ్ల: ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలతో ప్రజలు ఆర్థికంగా అభివృద్ధి చెందుతున్నారని డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నర్సింహరాజు అన్నారు. గురువారం మండలంలోని ఏలూరుపాడులో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. తొలుత మహిళలు పీవీఎల్‌కు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన ప్రతి ఇంటికీ వెళ్లి సంక్షేమ పథకాల లబ్ధిపై ఆరా తీశారు. కుటుంబాల వారీగా అందుతున్న సంక్షేమాన్ని వారికి వివరించి సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ఆశీర్వదించాలని కోరారు. సమస్యలు అడిగి తెలుసుకున్నారు. నర్సింహరాజు మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో పేద, మధ్య తరగతి పిల్లలు కూడా కార్పొరేట్ స్థాయిలో విద్యను అభ్యసించగలుగుతున్నారన్నారు. తెలుగుదేశం ప్రభుత్వంలో ఒక్క పేదవాడికి కూడా ఇల్లు గాని, ఇళ్ల స్థలం గాని ఇచ్చిన దాఖలాలు లేవన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చాక ప్రతి పేదవాడికి ఇల్లు ఇవ్వాలనే ఉద్దేశంతో 32 లక్షల మంది పేదలకు ఇల్లు స్థలాలు ఇచ్చిన ఘనత ఆయన ఒక్కరికే దక్కిందన్నారు. ప్రతిపక్ష నాయకులు ఎన్ని డ్రామాలాడిన ప్రజల నమ్మే స్థితిలో లేరని అన్నారు. ఏలూరుపాడు గ్రామం ఎప్పుడు తెలుగుదేశం పార్టీకే అనుకూలంగా ఉండేదని, కానీ నేడు సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి సంక్షేమ పథకాలతో సంతృప్తి చెందిన ప్రజలు వచ్చే ఎన్నికల్లో వైఎస్సార్ సీపీకి పట్టం కట్టేలా మాట్లాడుతున్నారన్నారు. రానున్న ఎన్నికల్లో కచ్చితంగా ఏలూరుపాడులో వైఎస్సార్ సీపీ మెజార్టీ సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యుడు చిన్నాపరపు రాంబాబు, వైఎస్సార్ సీపీ గ్రామ అధ్యక్షుడు దాట్ల శ్రీనివాసరాజు, మంతెన రామకృష్ణంరాజు, దాట్ల బాపిరాజు, బండ్రెడ్డి ఆది, పడమటి సుబ్బయ్య, దాట్ల రామభద్రిరాజు, పడమటి సతీష్, కొండా రమణ, కోన రంజిత్, సీహెచ్ అశోక్, జేమ్స్, పెనుమత్స రంగరాజు, ఉండి ఏఎంసీ డైరెక్టర్ గుండు నాగేశ్వరరావు, అచ్చారావు, పార్టీ శ్రేణులు, అభిమానులు పాల్గొన్నారు.

మాటిచ్చారు.. నెరవేరుస్తున్నారు...

- ప్రతి కుటుంబం ఆర్థికంగా బలోపేతం కావడమే సీఎం జగన్ లక్ష్యం
- ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్
- జొన్నలపాలెంలో గడప గడపకు మన ప్రభుత్వం


జొన్నలపాలెంలో మహిళకు పథకాలను వివరిస్తున్న ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్

వీరవాసరం: ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం వచ్చే ఏడాది జనవరి నెల నుంచి పెన్షన్‌ను రూ.3 వేలకు పెంచడానికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి నిర్ణయం తీసుకున్నారని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ తెలిపారు. వీరవాసరం మండలం మడుగు పోలవరం పంచాయతీ జొన్నలపాలెంలో గురువారం సాయంత్రం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎమ్మెల్యే శ్రీనివాస్ ఇంటింటికీ తిరిగి ప్రభుత్వం ద్వారా ప్రజలకు అందుతున్న సంక్షేమ పథకాలను వివరించడంతో పాటు గత నాలుగున్నరేళ్లుగా ప్రతి ఇంటికీ చేకూరిన లబ్ధిని వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2019 ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలన్నింటిని కూడా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నెరవేరుస్తున్నారని తెలిపారు. కరోనా సమయంలో రాష్ట్ర ఆర్థిక పరిస్థితి గణనీయంగా దెబ్బతిన్నప్పటికీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఎక్కడా కూడా వెనుకడుగు వేయకుండా ప్రజల సంక్షేమానికి నవరత్న పథకాలతో పాటు ఎన్నికల్లో ఇవ్వని హామీలను కూడా అమలు చేశారని గుర్తు చేశారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రజలకు ఒక్కసారి మాట ఇస్తే ఎన్ని కష్టనష్టాలు వచ్చినా ఆ మాటను ప్రజల కోసం కచ్చితంగా నెరవేరుస్తారని ఇందులో ఎటువంటి సందేహం లేదని అన్నారు. క్షేత్రస్థాయిలో ప్రజా సమస్యలు పరిష్కారం అయ్యే దిశగా గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి ప్రజల ఆశీస్సులు మెండుగా ఉన్నాయని వెల్లడించారు. వచ్చే ఎన్నికల్లో 175 సీట్లకు 175 సీట్లను ప్రజల ఆశీస్సులతో కచ్చితంగా గెలుచుకుంటామని, ఇందులో ఎటువంటి సందేహం లేదని అన్నారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ కోటిపల్లి బాబు, తహసీల్దార్ ఎం.సుందర్‌రాజు, ఎంపీడీవో జ్యోతి, పంచాయతీరాజ్ డీఈ స్వామి నాయుడు, సర్పంచ్ బోణం పరమేశ్వరరావు, మానుకొండ ప్రదీప్, కడలి ధర్మారావు, గొలగాని సత్యనారాయణ, నాగరాజు శ్రీనివాసరాజు, బండి బాలాజీ, అశోక్‌బాబు, మల్లుల పాటి య్య, జొన్నాల రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

రైతులకు అండగా వైఎస్ కుటుంబం


దెయ్యాలతిప్ప గ్రామంలో రైతు భరోసా కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్

ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్

భీమవరం అర్బన్: రైతులను నాడు, నేడు ఆదుకున్నది వైఎస్ కుటుంబమేనని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ అన్నారు. గురువారం భీమవరం మండలం దెయ్యాలతిప్ప గ్రామంలో రూ.21 లక్షల 80 వేల నిధులతో నిర్మించిన రైతు భరోసా కేంద్రాన్ని, హరిజన పేటలో రూ.11 లక్షలతో నిర్మించిన అంతర్గత సీసీ రోడ్డును, రూ.10 లక్షలతో నిర్మించిన మరో సీసీ రోడ్డును, రూ.12 లక్షల నిధులతో నిర్మించిన సీసీ రోడ్డును ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి గ్రామంలో రైతు భరోసా కేంద్రాలను ఏర్పాటు చేసి కియోస్క్ యంత్రం ద్వారా వ్యవసాయంలో ఆధునిక పద్ధతులు, సాంకేతిక మార్పులు ఎప్పటికప్పుడు రైతులకు తెలియజేయడమే కాక, నాణ్యమైన విత్తనాలు, ఎరువులు మార్కెట్ ధర కంటే తక్కువ ధరకు అందించి అధిక దిగుబడే లక్ష్యంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నదాతలకు అండగా నిలుస్తున్నారని అన్నారు. అంతేకాక పెట్టుబడి నిధి కింద రైతు భరోసా ద్వారా రూ.13 వేల 500, సున్నా వడ్డీ, పండించిన ధాన్యాన్ని సరిసైన మద్దతు ధరకు ప్రభుత్వమే కొనుగోలు చేయడం వంటి చేపడుతున్నారని తెలిపారు. ప్రకృతి వైపరీత్యాలు కారణంగా సాగులో నష్టపోతే పంటల బీమా ద్వారా నష్టపరిహారాన్ని చెల్లించేలా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చర్యలు తీసుకున్నారన్నారు. మహానేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి హయాంలో రైతులకు ఉచిత విద్యుత్, ఉచిత బోర్లు, రైతు రుణమాఫీ వంటివి రైతుల మేలు కోసం అనేక పథకాలు ప్రవేశపెట్టారని గుర్తు చేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ వై.రవికుమార్, జెడ్పీటీసీ సభ్యుడు కాండ్రేగుల నరసింహరావు, ఏఎంసీ మాజీ చైర్మన్ తిరుమాని ఏడుకొండలు, ఏఎంసీ డైరెక్టర్ బొమ్మిడి బాబు రాజేంద్రప్రసాద్, ఎంపీటీసీ సభ్యుడు రామాని నరసింహస్వామి, రామాని రెడ్డియ్య, మండల జేసీఎస్ కన్వీనర్ కోమటి రాంబాబు, కొట్టి కుటుంబరావు పాల్గొన్నారు.

భీమవరం ఆర్టీసీ డిపో మేనేజర్‌గా మూర్తి

భీమవరం(ప్రకాశంచౌక్): భీమవరం ఆర్టీసీ డిపో మేనేజర్‌గా పీఎస్‌వీఎంఎస్ఎన్ మూర్తి బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేసిన డిపో మేనేజర్ ఎస్.గిరిధర్ కుమార్‌ను తణుకు డిపోకు, తణుకు డిపో మేనేజర్ పీఎస్‌వీఎంఎస్ఎన్ మూర్తిని భీమవరం డిపోకు ఉన్నతాధికారులు బదిలీ చేశారు.

లలితా త్రిపుర సుందరీ దేవిగా అమ్మవార్లు

భీమవరం(ప్రకాశం చౌక్): భీమేశ్వర ఆలయంలో లలితా త్రిపుర సుందరీ దేవిగా మహిషాసురమర్దని అమ్మవారు

భీమవరం(ప్రకాశం చౌక్): దసరా మహోత్సవాలు భీమవరంలో వైభవంగా నిర్వహిస్తున్నారు. 5వ రోజు అమ్మవార్లు లలితా త్రిపుర సుందరీ దేవిగా పూజలందుకున్నారు. పట్టణ ఇలవేల్పు శ్రీ మావుళ్లమ్మ అమ్మవారు లలితా త్రిపుర సుందరీ దేవి అలంకరణలో దర్శనమిచ్చారు. ప్రధాన అర్చకుడు మద్దిరాల మల్లికార్జున శర్మ ప్రత్యేక పూజలు నిర్వహించారు. పంచారామ క్షేత్రంలో కొలువైన శ్రీ పార్వతి దేవిని అన్నపూర్ణా దేవిగా అలంకరించారు. శ్రీ ఉమా సోమేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. నాచువారి సెంటర్‌లోని శ్రీ కనక దుర్గమ్మ లలితా త్రిపుర సుందరీ దేవిగా దర్శనమిచ్చారు. శ్రీ భీమేశ్వరస్వామి ఆలయంలో కొలువైన శ్రీ మహిషాసురమర్దని అమ్మవారిని లలితా త్రిపుర సుందరీ దేవిగా అలంకరించారు. మెంటేవారి తోటలో విజయ కనదుర్గ అమ్మవారికి ప్రత్యేక అలంకరణ, పూజలు చేశారు. త్యాగరాజ భవనంలో ధనలక్ష్మి అలంకరణలో వాసవీ కన్యకా పరమేశ్వరి అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు.

మహాచండీగా దుర్గమ్మ

ఉండి: స్థానిక బాలాజీరావు పేటలో వేంచేసియున్న దుర్గమ్మ మహాచండీగా భక్తులకు దర్శనమిచ్చారు. సామూహిక కుంకుమ పూజలు చేశారు. భవానీ మాలధారులు అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు.

మహాచండీ దేవిగా పెద్దింట్లమ్మ

ఆకివీడు: శ్రీ దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా గురువారం అమ్మవార్లు మహాచండీ దేవి అలంకరణలో భక్తులకు దర్శనం ఇచ్చారు. స్థానిక పెద్దింట్లమ్మ, రాజరాజేశ్వరి అమ్మవారు, వనువులమ్మ అమ్మవారు, కనకదుర్గమ్మ వారు ప్రత్యేక అలంకరణలో భక్తులకు పూజించారు. కుంకుమార్చన, లలితా సహస్రనామ పారాయణం తదితర కార్యక్రమాలు నిర్వహించారు.


భీమవరం (ప్రకాశం చౌక్): భీమేశ్వర ఆలయంలో లలితా త్రిపుర సుందరీ దేవి అలంకరణలో మహిషాసురమర్దని అమ్మవారు

సీసలిలో చండీహోమం

కాళ్ల: సీసలి గ్రామంలో వేంచేసియున్న లక్ష్మీదుర్గ ఆలయంలో గురువారం చండీహోమం నిర్వహించారు. జక్కరం గ్రామానికి చెందిన శ్రీనివాస స్థపతి, భవాని దంపతులు హోమం చేశారు. ఆలయ అభివృద్ధికి రూ.20 వేలు కమిటీ సభ్యులకు అందజేశారు. మాజీ సర్పంచ్ కె.శ్రీనివాసరావు, నూకల భోగేంద్ర బాబు, ఆలయ కమిటీ, భవానీలు పాల్గొన్నారు.

నేడు జాతీయ నాయకుల విగ్రహాల ఆవిష్కరణ

వీరవాసరం: నవుడూరు జంక్షన్‌లో నేషనల్ ఫ్లాగ్ టవర్ వద్ద ఏర్పాటు చేసిన జాతీయ నాయకులు మహాత్మా జ్యోతిరావు పూలే, నేతాజీ సుభాష్ చంద్రబోస్, విప్లవ జ్యోతి అల్లూరి సీతారామరాజు, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహాలను ప్రభుత్వ విప్, భీమవరం ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ శుక్రవారం ఉదయం ఆవిష్కరిస్తారని నేషనల్ ఫ్లాగ్ టవర్ నిర్మాత వడ్డీ సుబ్బారావు తెలిపారు. ఆజాదీ కా అమృత్ మహోత్సవ్‌లో భాగంగా చేపడుతున్న ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ పాల్గొనాలని కోరారు.

ప్రకటన

నా క్లయింట్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ భీమవరం వారు నాతోలిపిన సంప్రాయిషీ ప్రకారం తెలియజేయునది ఏమనగా ఈక్రింది షెడ్యూల్ దాఖలా ఆస్తిని కుమారి నందిపాటి సాహసి తండ్రి రామకృష్ణ మార్ట్గేజ్ చేయుటకు అంగీకరించారు. సదరు ఆస్తిపై ఏ విధమైన అభ్యంతరాలు ఉన్నా ఈ ప్రకటన వెలువడిన వారం రోజులలో తెలియజేయవలెను. తరువాత వచ్చిన అభ్యంతరములు స్వీకరించబడవు. గునుపూడి సబ్‌రిజిస్ట్రార్ డాక్యుమెంట్ నం.174/2022, ఆర్.యస్.నం.312/12, 13, 14, 15 పాలకోడేరు మండలం విస్సాకోడేరుకు చెందిన 508-20-00 చ.గ. స్థలానికి హద్దులు తూర్పు: రోడ్డు, పడమర: నందిపాటి ఉదయభాస్కర్ స్థలం, ఉత్తరం: కుందవల్లి కామేశ్వరి స్థలం, దక్షిణం: రోడ్డు.
పి.డి.యస్.వి.బాలాజీ, బి.కాం.,బి.ఎల్., అడ్వకేటు, పాలకొల్లు, సెల్: 94904 38732

దసరా విజయీభావ శోభాయాత్ర అభినందనీయం

భీమవరం(ప్రకాశం చౌక్): అన్ని వర్గాలకు విజయం చేకూరాలని, దసరా వేడుకల్లో విజయీభావ శోభాయాత్ర నిర్వహించడం అభినందనీయమని ఆర్టీసీ బస్టాండ్ సీఐ ఆంజనేయులు అన్నారు. శ్రీ విజ్ఞాన వేదిక ఆధ్వర్యాన నిర్వహిస్తున్న దసరా విజయీభావ శోభాయాత్ర ఆటో యూనియన్ నాయకులు, డ్రైవర్లతో నిర్వహించారు. నిర్వాహకుడు చెరుకువాడ రంగసాయి మాట్లాడుతూ ప్రతి వ్యక్తి దైనందిన జీవితంలో సమాజం కోసం ఆధ్యాత్మిక భావంతో మెలగాలన్నారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులు కడలి హరిబాబు, పంపన గోపి, వాసు తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

భీమవరం అర్బన్: భీమవరం మండలంలోని పెద గరువు విద్యుత్ ఉప కేంద్రం పరిధిలో 11 కేవీ లైన్లపై చెట్లు, కొమ్మలు తొలగింపు నిమిత్తం శుక్రవారం పలు గ్రామాలకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ట్రాన్స్‌కో ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ పీర్ అహ్మద్ ఖాన్ గురువారం తెలిపారు. వెంప, శ్రీరామపురం, శివన్నారాయణపురం గ్రామాలకు ఉదయం 6.30 నుంచి మధ్యాహ్నం 12.30 వరకు విద్యుత్ సరఫరా ఉండదని, వినియోగదారులు సహకరించాలని కోరారు.

పాలకోడేరు మండలంలో..

పాలకోడేరు: ఈనెల 20వ తేదీ శుక్రవారం ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు విస్సాకోడేరు రూరల్, శృంగవృక్షం ఇండస్ట్రీయల్ ఫీడర్‌లపై చెట్ల కొమ్మలు తొలగింపు నిమిత్తం విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ పీర్ అహ్మద్ ఖాన్ తెలిపారు. బంటుమిల్లి, శృంగవృక్షం, విస్సాకోడేరు వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు.

సాక్షి
సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.
వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు
వ్యాపార, ఉద్యోగ, ఐహరంగ ప్రకటనలు
శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు
అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.
భీమవరం డివిజన్
90102 23729
Office mail : tpgadvt@gmail.com